వివరాలు తెలుసుకుంటున్న ఎస్సై రవికుమార్

కమ్మపల్లిలో గుప్తనిధుల కోసం తవ్వకాలు

■ జేసీబీ, కారు, మూడు బైక్‌లు స్వాధీనం ■ పది మందిపై కేసు నమోదు

నర్సంపేట, ఫిబ్రవరి 8: మండలంలోని కమ్మపల్లిలో గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపారు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. కమ్మపల్లిలో మాజీ సర్పంచ్ రాయపురి కట్టయ్య ఇంటి వెనకాల ఉన్న వ్యవసాయ భూమిలోని పెరడులో కొంతమంది శుక్రవారం అర్ధరాత్రి గుప్తనిధుల కోసం తవ్వకాలు చేపట్టారు. జేసీబీతో తవ్వకాలు చేస్తుండగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే నర్సంపేటటౌన్ సీఐ రమణమూర్తి, ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు అదేరాత్రి ఘటనా స్థలానికి చేరుకొని విచారించారు.

కమ్మపల్లికి రాయపురి కట్టయ్య (ప్రస్తుతం శాంతినగర్, నర్సంపేట), ఇదే గ్రామానికి చెందిన గడ్డం నరేందర్, వరంగల్‌కు చెందిన వేణుగోపాల్, సంగెం మండలం మొండ్రాయికి చెందిన గొడుగు నగేశ్, ఇదే గ్రామానికి చెందిన కన్నెబోయిన పెద్దరాజు, దుగ్గొండి మండలం నాచినపల్లికి చెందిన కసంమల్ల నరేశ్, వరంగల్ కాశీబుగ్గ శివాలయ ప్రాంతానికి చెందిన తుమ్మ వినోద్‌కుమార్, హనుమకొండ కొత్తూర్‌జెండాకు చెందిన నాంపెల్లి రామకృష్ణ, వరంగల్‌కు చెందిన భిక్షపతి, శ్యామ్‌తోపాటు మరికొంత మంది గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపినట్లు పోలీసులు నిర్ధారించారు. దీంతో ఆర్ఐ మహ్మద్ రజాక్ ఫిర్యాదు మేరకు పది మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు. అదేవిధంగా జేసీబీ, కారు, మూడు బైక్‌లను సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు.

ఎర్రబెల్లిని విమర్శించే అర్హత బిల్లాకు లేదు

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహానాయక్

రాయపర్తి, ఫిబ్రవరి 8: నలబై ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో మచ్చలేని నేతగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును విమర్శించే అర్హత బీఆర్ఎస్ బహిష్కృత నేత బిల్లా సుధీర్‌రెడ్డికి లేదని పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్ అన్నారు. మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం మండల నాయకులు జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. సుధీర్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకుడిగా మండల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చలేదని విమర్శించారు. ఎర్రబెల్లి దయాకర్‌రావును విమర్శించినంత మాత్రాన సుధీర్‌రెడ్డి గొప్ప నాయకుడు కాలేడన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల నాయకులు పూస మధు, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, గారె నర్సయ్య, అయిత రాంచందర్, చందు రామ్‌యాదవ్, తాళ్లపల్లి సంతోష్ గౌడ్, బాషబోయిన సుధాకర్, చందు సతీశ్, చిన్నాల ఉప్పలయ్య, మర్రి వెంకటేశం, చిన్నాల యాదగిరి పాల్గొన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★శ్రీ ఆర్ముఖ బార్ & రెస్టారెంట్ కరీమాబాద్ యందు పనిచేయుటకు వర్కర్లు వెంటనే కావలెను. సంప్రదించగలరు. సెల్ : 8019803598.
NTW-326593

★ Hiring marketing executives & technicians for Solar company experience & freshers can apply Quadegre /IT/Diploma Ph: 9618290901
NTW-000

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

వృద్ధాశ్రమము

★హన్మకొండ వడ్డెపల్లి నందు ఆధునిక వసతులతో గత పది సంవత్సరాల నుండి 50 మంది వృద్ధులకు సేవలు అందిస్తూ నూతనంగా బ్లాకు అందుబాటులోకి తేవడం జరిగింది. సంప్ర: సెల్: 9949189357, 7287998022
NTW-332460

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME

I, **BONTHALA GEETHA SRI, W/o. BONTHALA RATNAKAR,** Aged 26 yrs, Occu: House Wife, R/o. H.No. 7-3, Kasimpally Village, Bhupalpally Mandal, Jayashankar Bhupalpally Dist. My name Changed from **USAKAMALLA BHULAXMI**, to **BONTHALA GEETHA SRI, W/o. BONTHALA RATNAKAR**, for all purposes.

శ్రీలక్ష్మీగణపతి రియల్ ఎస్టేట్స్

★రామన్నపేటలో 70 గజాలు, 50 గ. G+1, 400 గజాలు, 72 గజాలు, 170 గజాలు G+2, 204 గజాలు G+2, 204 G+1, 66 G+2, 120 గజాలు చమన్ మావద్ద కలవు. సంప్ర: సెల్: 8096104080, 9292104080
NTW-326585

BUILDING FOR SALE

★H.No: 2-6-75, Circuit House, Nakalgutta Hanamkonda, Ground floor Bldg, 160.7 Sq.yds, 1000 sqft RCC buildup area, East Facing, 1.15 Cr. Clear tittle, Brokers pls excuse. **Contact: 9949912347, 999896 12347, 63025 53816.**
NTW-332462

FLAT FOR SALE

★**Appartment Flat for Sale in** Karunya Homes, 5th Floor, 850 Sq.ft., Siddhartha Nagar, Fatima Nagar, Kazipet, Price: Rs. 30 Lakhs. Contact through Whatsapp message: 9440509659.
NT-08565

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

అధికారులు సమన్వయంతో పని చేయాలి

- జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేయాలి
- ఏకవీర ఆలయం యూనెస్కో గుర్తింపునకు చర్యలు చేపట్టాలి
- శిల్పారామం కోసం స్థల సేకరణ
- అధికారుల సమీక్షలో కలెక్టర్ సత్యశారద

మాట్లాడుతున్న కలెక్టర్ సత్య శారద

ఖిలావరంగల్, ఫిబ్రవరి 8: జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ సత్యశారద ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం ఆమె జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, డీటీవో శివాజీతో కలిసి శనివారం సమీక్షించారు. జిల్లా పర్యాటక రంగంగా అభివృద్ధి చెందేందుకు అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. పర్యాటక ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని మొగిలిచర్లలో ఏకవీర ఆలయాన్ని ప్రణాళికాబద్ధంగా పునరుద్ధరించి యూనెస్కోలో గుర్తింపు పొందే స్థాయికి తీసుకురావాలని సూచించారు. ఇందుకోసం రెవెన్యూ, పురావస్తు, కుడా అధికారులు, చరిత్రకారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, చేపట్టాల్సిన పనులు, కావాల్సిన నిధులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆలయ ప్రాంతంలో హద్దులు ఏర్పాటు చేసిన స్థలంలో చెట్లతో గ్రీన్ ప్రహరీ ఏర్పాటు చేయాలన్నారు. అలాగే, పురాతన బావిని శుభ్రం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే, మొగిలిచర్లలో అక్కడక్కడ పడి ఉన్న 55 శిల్పాలను ఆలయ ప్రాంగణంలోకి తరలించి, పార్కు ఏర్పాటుకు చర్యలు ప్రారంభించాలన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి నిధుల కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలన్నారు.

పాకాలలో అభివృద్ధి పనులు

పాకాల సరస్సులో బోటింగ్, బటర్‌ఫై పార్కు, కాటేజీలు ఏర్పాటు చేసి ఇప్పటికే ఎకో టూరిజంగా అభివృద్ధి చేశామని కలెక్టర్ అన్నారు. వివిధ రకాల పక్షులతో ప్రత్యేకంగా పక్షుల పార్కు, పురావస్తు శాఖ మ్యూజియం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం పర్యాటక రంగాన్ని ప్రోత్సహిస్తున్నదని, పాకాల సమీపంలో కోయ తెగ గ్రామాన్ని గుర్తించి హోం స్టే కోసం చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో శిల్పారామం ఏర్పాటుకు 3 నుంచి 5 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల్లో సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రతి పర్యాటక ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం కార్యాచరణ రూపొందించాలన్నారు. జిల్లావ్యాప్తంగా వివిధ పాఠశాలలు, కళాశాలలో ఏర్పాటు చేసిన సుమారు 500 యువ టూరిజం క్లబ్‌లకు పర్యాటక రంగ అభివృద్ధి దిశగా అవగాహన కల్పించాలన్నారు. సమీక్షలో ఇంటాక్ట్ కో కన్వీనర్ రిటైర్డ్ ప్రొఫెసర్ పాండురంగారావు, రెవెన్యూ, పురావస్తు, దేవాదాయ, అటవీ, గిరిజన సంక్షేమ, జీడబ్ల్యూఎంసీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కోట చెరువులో వ్యర్థాలను తొలగించాలి

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు కోట చెరువులోని వ్యర్థాలను తొలగించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఇరిగేషన్, బల్దియా, రెవెన్యూ అధికారులతో ఆమె సమీక్షించారు. కోట చెరువు సుందరీకరణ, ఫెన్సింగ్, ఎఫ్‌టీఎల్ హద్దులు ఏర్పాటు చేసి బండ్ కోసం నివేదిక అందించాలన్నారు. ఈ నెల 25న జరగనున్న విచారణకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. సమీక్షలో కమిషనర్ అశ్వినీ తానాజీ వాకాడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, ఇరిగేషన్ అధికారి శంకర్, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్ పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నాయకులు క్రియాశీలకంగా పని చేయాలి

నర్సంపేట, ఫిబ్రవరి 8: విద్యార్థి నాయకులు క్రియాశీలకంగా పని చేసినప్పుడే ప్రభుత్వాలు సక్రమంగా పని చేస్తాయని భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. భారత జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్ (బీజేఎస్ఎఫ్) వరంగల్ జిల్లా అధ్యక్షుడు తడిగొప్పుల మల్లేశ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఆమె హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాగృతి ఆధ్వర్యంలో చేపట్టబోయే భవిష్యత్ కార్యాచరణపై ఆమె వివరించారు.

రైస్ మిల్లుల్లో అధికారుల ఆకస్మిక తనిఖీలు

నర్సంపేట/ఖానాపురం, ఫిబ్రవరి 8: నర్సంపేట డివిజన్‌లోని పలు రైస్ మిల్లులను శనివారం సివిల్ సప్లయ్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సివిల్ సప్లయ్, విజిలెన్స్ అండ్ టాస్క్‌ఫోర్స్ రిటైర్డ్ ఎస్పీ శశిధర్‌రాజ్ ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గంలోని రైస్ మిల్లుల్లో అధికారులు రికార్డులు, బియ్యం నిల్వలు, అమ్మకాలు, ఎగుమతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రైస్ మిల్లుల యాజమాన్యాలకు సూచనలు చేశారు. అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఖానాపురం మండలంలోని అశోక్‌నగర్ దత్తసాయి, బాలాజీ, రాగంపేటకు చెందిన విజయలక్ష్మి రైస్ మిల్లుల్లో తనిఖీలు నిర్వహించారు. రాగంపేట శివరాం రైస్ మిల్లుకు అధికారులు వెళ్లినా తాళం వేసి ఉండడంతో వెనుదిరిగారు. తనిఖీల్లో సివిల్ సప్లయ్ ఓఎస్‌డీలు ప్రభాకర్, శ్రీధర్, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, సీఐ పండారి, రాఘవేంద్ర, వాసంతకుమార్, నర్సంపేట టౌన్ సీఐ రమణమూర్తి, దుగ్గొండి సీఐ సాయిరమణ, నర్సంపేట ఎస్సైలు గూడ అరుణ్‌కుమార్, రవికుమార్, డీఎస్పీ శేఖర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు లక్ష్మయ్య, పండరీనాథ్, ఎస్సై రఘుపతి, డీటీ సంధ్యారాణి పాల్గొన్నారు.

జిల్లాలో 13 పోలింగ్ కేంద్రాలు : కలెక్టర్

ఖిలావరంగల్, ఫిబ్రవరి 8: వరంగల్-ఖమ్మం, నల్లగొండ నియోజకవర్గం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం జిల్లాలో 13 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ సత్య శారద తెలిపారు. వర్ధన్నపేట, రాయపర్తి, నెక్కొండ జడ్పీఎస్ఎస్‌లు, ఖానాపురం జూనియర్ కళాశాల, నర్సంపేట జడ్పీఎస్ఎస్(బాలురు), చెన్నారావుపేట ఎంపీపీఎస్, పర్వతగిరి, సంగెం, నల్లబెల్లి, దుగ్గొండి, గీసుగొండ జడ్పీఎస్ఎస్‌లు, వరంగల్ ఇస్లామియా జూనియర్ కళాశాల, ఖిలావరంగల్ మండలం రంగశాయిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, 2304 మంది ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు.

వాడీవేడిగా సొసైటీ మహాసభ

దుగ్గొండి, ఫిబ్రవరి 8: నాచినపల్లి సొసైటీ పాలకవర్గంలో 2020 నుంచి 2025 వరకు ఐదేళ్లలో జరిగిన లావాదేవీలపై సొసైటీ చైర్మన్ సుకినె రాజేశ్వర్ రావు అధ్యక్షతన శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారుఁ. రైతుల నుంచి సకాలంలో ధాన్యం, మక్కలు కోనుగోలు చేశామని, కాంప్లెక్స్ ఎరువు బస్తాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పాలకవర్గ సభ్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నారని చెప్పారు. కాగా, మినిట్స్ బుక్‌లో పాలకవర్గ సభ్యులు సంతకాలు చేశారు. తర్వాత సిబ్బంది మద్దెల సుధాకర్ చేతిలో ఉన్న బుక్‌ను అధికార పార్టీకి చెందిన వైస్ చైర్మన్ గుడిపెల్లి ధర్మారెడ్డి చించేశాడు. దీంతో సభలో వాగ్వాదం చోటుచేసుకుంది.

సమయపాలన పాటించకుంటే చర్యలు : డీఎంహెచ్‌వో

దుగ్గొండి, ఫ్రిబవరి 8: వైద్య సిబ్బంది సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవని డీఎంహెచ్‌వో బి.సాంబశివరావు హెచ్చరించారు. మండలకేంద్రంలోని పీహెచ్‌సీని శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యలను ఎలా చేరుకోవాలి, ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచే విధానం, మతాశిశు సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాలు, సంక్రమిత, అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ పరీక్షలపై వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ మోహన్‌సింగ్, డాక్టర్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

సర్కారు బడుల అభివృద్ధికి ముందుకురావాలి

ఖానాపురం, ఫిబ్రవరి 8: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకురావాలని ఎంపీడీవో సునీల్ రాజ్‌కుమార్ కోరారు. ధర్మారావుపేటలోని జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థుల సౌకర్యార్థం గ్రామానికి చెందిన మాడ్రాజు వెంకన్న తన సొంత ఖర్చులతో నిర్మించిన మరుగుదొడ్లను శనివారం ఎంపీడీవో ప్రారంభించారు. పేద విద్యార్థులు చదువుకునే పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు ముందుకొచ్చిన వెంకన్నను అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం చరణ్‌సింగ్, ఏపీవో అనిత, మాడ్రాజు అనిల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శిల్పి కళాకారుడికి నన్నపునేని నరేందర్ పరామర్శ

కాశీబుగ్గ/కరీమాబాద్, ఫిబ్రవరి 8: వరంగల్ 20వ డివిజన్ పద్మనగర్‌కు చెందిన శిల్పి కళాకారుడు మార్త సోమయ్యకు ఇటీవల శస్త్ర చికిత్స జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శనివారం సోమయ్యను కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ 20వ డివిజన్ అధ్యక్షుడు ఇక్బాల్, 19వ డివిజన్ యూత్ అధ్యక్షుడు సిలువేరు పవన్‌కుమార్, నాయకులు కుసుమ సారంగపాణి, మార్త భాస్కర్, ములుక సురేశ్, లడ్డూ, చెన్నూరి కిశోర్, రవికుమార్, యోగి ఉన్నారు. అలాగే, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ తల్లి ఇటీవల మరణించగా, నన్నపునేని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

సోమయ్యను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్

దోపిడీదారులకు రెడ్ కార్పెట్ వేసిన కేంద్రం

ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

వరంగల్‌చౌరస్తా: కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎంసీపీఐ(యూ) నాయకులు

వరంగల్‌చౌరస్తా, ఫిబ్రవరి 8: కేంద్రంలోని బీజేపీ ప్రవేశపెట్టిన బడ్జెట్ దోపిడీదారులు, కార్పొరేట్ శక్తులకు రెడ్ కార్పెట్ వేసినట్లు, కష్టజీవులను దోచుకునేలా ఉందని ఎంసీపీఐ(యూ) జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేశ్, నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ ధ్వజమెత్తారు. కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ వరంగల్ హెడ్‌పోస్టాఫీస్ సెంటర్‌లో ఎంసీపీఐ(యూ) నాయకులు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ వార్షిక బడ్జెట్‌ను సవరించి, దేశ ప్రయోజనాలు, రాష్ట్రాల అవసరాలను గుర్తించి, తదనుగుణంగా కేటాయింపులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

అన్యాయం చేసిన కేంద్రం

గీసుగొండ/సంగెం: కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేశారని ఆరోపిస్తూ ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో మండలంలోని కొమ్మాల స్టేజీ వద్ద ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. దీంతో వరంగల్-నర్సంపేట ప్రధాన రహదారిపై భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఈ సందర్భంగా పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ఎనిమిది మంది ఎంపీలను గెలిపిస్తే ఒక్క రూపాయి నిధులు కూడా తేలేదని విమర్శించారు. తెలంగాణకు అన్యాయం జరిగినా కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. చిన్న, సన్నకారు రైతులు, కూలీలకు అన్యాయం చేస్తూ బడా వ్యాపారులకు లాభం చేకుర్చేలా బడ్జెట్ ఉందన్నారు. అలాగే, ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో సంగెం మండలకేంద్రంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కేంద్ర బడ్జెట్ మధ్య తరగతి కుటుంబాలకు అన్యాయం చేసేలా ఉందన్నారు.

నైపుణ్యాలు మెరుగుపర్చుకుంటే ఉజ్వల భవిష్యత్

మాట్లాడుతున్న ఆర్డీవో ఉమరాణి

ఖానాపురం, ఫిబ్రవరి 8: విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపర్చుకుంటే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని నర్సంపేట ఆర్డీవో ఉమరాణి, డీఆర్డీవో కౌసల్యాదేవి అన్నారు. ఖానాపురం మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలతోపాటు అశోక్‌నగర్ సైనిక్ స్కూల్, కేజీబీవీ, బుధరావుపేట మోడల్ స్కూల్, బ్రిలియంట్ గ్రామర్ పాఠశాలలోని విద్యార్థులకు ఏకకాలంలో శనివారం స్ఫూర్తి కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ప్రతి పాఠశాలకు ఒక రిటైర్డ్ హెచ్ఎం తోపాటు జిల్లా, మండలస్థాయి అధికారితో జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఖానాపురం జూనియర్ కళాశాలలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, అశోక్‌నగర్ కేజీబీవీలో డీఆర్డీవో కౌసల్యాదేవి మాట్లాడుతూ విద్యార్థులు తాము నేర్చుకున్న స్వీయ అనుభవాలను నైపుణ్యాలుగా మార్చుకోవాలన్నారు. ధైర్యంగా నిర్ణయాలు తీసుకోవాలని, సమయస్ఫూర్తి కలిగి ఉండాలన్నారు. ఉద్వేగాలను అదుపులో పెట్టుకోవాలని, ఒత్తిడిని నియంత్రించుకోవాలని సూచించారు. మొబైల్‌కు బానిస కావొద్దన్నారు. కార్యక్రమంలో డీటీడీవో సౌజన్య, ఏడీ ఆర్డీవో రేణుకాదేవి, ఎంఈవో శ్రీదేవి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, డిప్యూటీ సీఈవో వసుమతి, డీపీఎం సరిత, దయాకర్, డీఆర్వో విజయలక్ష్మి, కొలిశెట్టి పూర్ణచందర్‌రావు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న విద్యా పరిరక్షణ కమిటీ బాధ్యులు

విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి

ఖిలావరంగల్, ఫిబ్రవరి 8: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏ శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట విద్యా పరిరక్షణ కమిటీ వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. అనంతరం డీఆర్వో విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. విద్యారంగం తీవ్ర సంక్షోభంలో ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యారంగానికి కనీసం 15 శాతం నిధులు కేటాయిస్తామని ఎన్నికల సమయంలో ప్రకటించినట్లు గుర్తుచేశారు. కానీ, ఇందుకు భిన్నంగా గతేడాది విద్యారంగానికి కేవలం 7.3 శాతం మాత్రమే నిధులు కేటాయించారని గుర్తుచేశారు. వివిధ రాష్ట్రాల్లో సగటున 14.7 శాతం కేటాయిస్తుండగా, మన రాష్ట్రం సగం కూడా కేటాయించలేదని విమర్శించారు. డీటీఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కే భోగేశ్వర్, జిల్లా అధ్యక్షుడు అశోక్, శాఖల అధ్యక్షులు గోవిందరావు, యాకయ్య, ముజాయుద్దీన్, సురేశ్ బాబు, సదానందం, రాంరెడ్డి, జగన్మోహన్, భూమేశ్, రఘువీర్, మనోజ్, స్వామి, ఆనందాచారి, రమేశ్, శ్రీనివాస్, దినేశ్, నారాయణరెడ్డి, హరిప్రసాద్, రవికుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'పెండింగ్ పథకాలు విడుదల చేయాలి'

నర్సంపేట, ఫిబ్రవరి 8: భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ సంక్షేమ పథకాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీఆర్టీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేశ్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో భవన నిర్మాణ కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశం బుర్రి ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు రాష్ట్రంలో ఏ ఒక్క భవన నిర్మాణ కార్మికుడికి పథకాలు అందలేదన్నారు. జిల్లాలో 24 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు చేస్తామన్నారు.

కలెక్టర్‌కు పూల మొక్క అందజేస్తున్న డీటీవో శోభన్‌బాబు

కలెక్టర్‌ను కలిసిన ఇన్‌చార్జి డీటీవో

ఖిలావరంగల్, ఫిబ్రవరి 8: కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సత్యశారదను ఇన్‌చార్జి డీటీవో శోభన్‌బాబు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పూల మొక్క అందజేశారు. ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

బీసీలపై కాంగ్రెస్‌ది సవతితల్లి ప్రేమ

చెన్నారావుపేట, ఫిబ్రవరి 8: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలపై సవతితల్లి ప్రేమ చూపిస్తున్నది. అన్ని విధాలా న్యాయం చేస్తామని చెప్పి, కుల గణన పేరుతో బీసీల జనాభాను తగ్గించి చూపించింది. వాస్తవాలను వక్రీకరించే కాంగ్రెస్ విధానాలను ప్రజలు గమనిస్తున్నారు. బీసీలకు అన్యాయం చేయాలని చూస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజలు గుణపాఠం చెబుతారు.

– మురహరి రవి, అమీనాబాద్ పీఏసీఎస్ చైర్మన్

కావాలనే కాంగ్రెస్ అన్యాయం చేస్తున్నది

కాశీబుగ్గ, ఫిబ్రవరి 8: కుల గణనలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది. ఈ సర్వే పూర్తిగా అసమగ్రంగా, బీసీల వాస్తవ జనాభాను తక్కువగా చూపేలా రూపొందించారు. ప్రభుత్వం పారదర్శంగా నిర్వహించి పునఃసమీక్షించాలి. బీసీలకు అన్యాయం జరిగితే న్యాయ పోరాటం చేస్తాం.

– నేరెళ్ల రాజు, వర్ధన్నపేట డివిజన్ల ఫోరం కన్వీనర్, వరంగల్ పీఏసీఎస్ డైరెక్టర్

మరోసారి బీసీల సత్తా చాటుతాం

రాష్ట్ర జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలకు సముచిత న్యాయం జరిగే వరకూ పోరాడుతాం. బీసీలను అణగదొక్కేందుకు రేవంత్